

## ఒక టీంగా పనిచేసి చక్కని ఫలితాలను అందిద్దాం  - వరంగల్ పోలీస్ కమిషనర్ ఏ.వి. రంగనాథ్

మన మందరం ఒక జట్టుగా పనిచేసి వరంగల్ పోలీస్ కమిషనరేటకు చక్కని ఫలితాలను అందిద్దామని వరంగల్ పోలీస్ కమిషనర్ సిబ్బందికి సూచించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కమిషనర్ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారిగా వరంగల్ పోలీస్ కమిషనర్ ఏ.వి రంగనాథ్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో విధులు నిర్వహించే వివిధ పోలీస్ విభాగాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఇందులో భాగంగా పోలీస్ కమిషనరేట్ కార్యాలయములోని ఆర్మ్డ్ రిజర్వ్ విభాగంతో పాటు హోంగార్డ్స్ . యం.టి. కమాండ్ కంట్రల్, బాంబ్ డిస్పోజల్ విభాగం, సిసిఆర్బి, ట్రాఫిక్ కౌన్సిలింగ్ సెంటర్, కంట్రోల్ రూం, డాగ్ స్కాడ్, ఆర్.ఐ, కన్స్యూమర్ స్టోర్స్, స్పెషల్ బ్రాంచ్, వైద్యశాలతో పాటు డిసిపిలు, అదనపు డిసిపిలు, ఇతర పోలీస్ అధికారుల కార్యాలయాలు మరియు నూతనంగా నిర్మించబడుతున్న వరంగల్ పోలీస్ కమిషనరేట్ భవనాన్ని పోలీస్ కమిషనర్ అధికారులతో కల్సి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యాలయాల్లో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది మరియు వారు నిర్వర్తిస్తున్న విధులను పోలీస్ కమిషనర్ సంబంధిత అధికారులను అడిగితెలుసుకున్నారు. అనంతరం ఆర్మ్డ్ రిజర్వ్ విభాగం సిబ్బందితో పోలీస్ కమిషనర్ ముచ్చటిస్తూ సిబ్బందికి ఏదైనా సమస్యతో వుంటే ఎప్పుడైనా తనను కలుసుకోవచ్చని లేదా సంక్షిప్త మేసేజ్ ద్వారా కూడా తమ సమస్యను తెలియజేసుకోవచ్చని. ముఖ్యంగా సిబ్బంది క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని, అదే విధంగా క్రమశిక్షణ అతిక్రమిస్తే మాత్రం సహించేది లేదని, సిబ్బంది సంక్షేమంపై కూడా ప్రత్యేక దృష్టి సారిస్తాని, ముఖ్యంగా సిబ్బందికి విశ్రాంతి కల్పించడంతో పాటు వారు తెలియజేసే సమస్యలపై స్పందిస్తానని, రానున్న రోజుల్లో మీరందరి కల్పి ప్రత్యేకంగా సమావేశమవుతామని పోలీస్ కమిషనర్ తెలియజేసారు.

ఈ తనిఖీల్లో ఏఆర్ అదనపు డిసిపిలు సంజీవ్, సురేష్ కుమార్, ఎసిపిలు నాగయ్య, అనంతయ్య, సురేందర్, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి తిరుమల్, అర్.ఐలు నగేష్, భాస్కర్, చంద్రశేకర్తో పాటు సంబంధిత విభాగాలకు చెందిన ఇంచార్జిలు, సిబ్బంది పాల్గోన్నారు.

వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయము